తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
21 జూన్ 2026
పేజీలు : 8



# ఎన్ఎస్‌పీ క్వార్టర్లలో ‘అక్రమాల కాలనీ’




## ‘నివాసం’ పేరిట నిబంధనలు గాలికి..

- ఉద్యోగుల కోసం నిర్మించిన ఇళ్లలో అనధికార నివాసాల జోరు
- రిటైర్డ్ ఉద్యోగుల తిష్ట... అద్దెల రూపంలో ప్రైవేట్ ఆదాయాలు
- క్వార్టర్లలో వ్యాపారాలు.. నిర్మాణాల్లో నిబంధనల ఉల్లంఘన
- ముడుపులు అందటం వల్లనే అధికారుల మౌనం..!?

**మిర్యాలగూడ (జనంసాక్షి):**
ఉద్యోగుల నివాస అవసరాల కోసం నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్‌పీ) క్వార్టర్లు ప్రస్తుతం నిబంధనల ఉల్లంఘనలకు కేంద్రబిందువుగా మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్వీసులో ఉన్న నీటిపారుదల శాఖ ఉద్యోగులకు మాత్రమే కేటాయించాల్సిన క్వార్టర్లు ఇతర శాఖల ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లగా, ప్రభుత్వ ఆస్తులు వ్యక్తిగత ఆదాయ వనరులుగా మారాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేటాయింపుల నుంచి నిర్మాణాల వరకు అనేక అంశాల్లో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా అధికారులు మౌనంగా ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
మిర్యాలగూడలోని ఎన్ఎస్‌పీ క్వార్టర్ల కేటాయింపులు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నిర్మాణ సమయంలో అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది నివాసం కోసం సుమారు 82 ఎకరాల ప్రభుత్వ భూమిలో 388 క్వార్టర్లు నిర్మించారు. ఇందులో ఈఈ టైపు-4, ఏ టైపు-36, బీ టైపు-106, సీ టైపు-205, హాస్టల్ టైపు-30, ఏఈ టైపు-5 క్వార్టర్లు ఉన్నాయి. ఈ క్వార్టర్లకు అద్దె ఈఈ టైపుకి 1049/-, ఈఈ క్యూసీ టైపుకి 855/-, ఏ టైపుకి -628/-, బి టైపుకి -389/-, సి టైపుకి -189/-రూపాయలుగా నిర్ణయించారు. కొన్ని క్వార్టర్లు ఎన్ఎస్పీ కార్యాలయాలకి, మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలకి కేటాయించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నీటిపారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మాత్రమే ఈ క్వార్టర్లను కేటాయించాలి. ఉద్యోగి వేతనంలో నుంచి ఇంటి అద్దె కట్ చేయడంతో పాటు ప్రభుత్వ నిర్దేశిత అద్దె చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యోగ విరమణ అనంతరం మూడు నెలల్లో క్వార్టర్ ఖాళీ చేయాలి. అలాగే ఆరు నెలల్లో పదవీ విరమణ పొందనున్న ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించరాదు. అయితే ఈ నిబంధనలను పక్కనబెట్టి నెల, రెండు నెలల్లో రిటైర్ అయ్యే ఉద్యోగులకు సైతం క్వార్టర్లు కేటాయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నీటిపారుదల శాఖకు సంబంధం లేని ఇతర శాఖల ఉద్యోగుల్లో సుమారు 25 మందికి కూడా క్వార్టర్లు కేటాయించినట్లు సమాచారం. రిటైర్డ్ ఉద్యోగులు సంవత్సరాలుగా క్వార్టర్లు ఖాళీ చేయకుండా కొనసాగుతుండగా, కొందరు హైదరాబాద్ వంటి ప్రాంతాలకు నివాసం మార్చుకుని ఇక్కడి క్వార్టర్లను ప్రైవేట్ వ్యక్తులకు అద్దెకు ఇచ్చి ఆదాయం పొందుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి స్వల్ప అద్దె చెల్లిస్తూ, ప్రైవేట్ వ్యక్తుల నుంచి నెలకు రూ.3,000 నుంచి రూ.4,000 వరకు వసూలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం క్వార్టర్లలో సగానికి పైగా ఇళ్లలో ప్రైవేట్ వ్యక్తులే నివసిస్తున్నట్లు సమాచారం.




**క్వార్టర్లలో వ్యాపారాలు.. నిర్మాణాల్లో స్వైర విహారం**
క్వార్టర్లలో నివసించే వారు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించ రాదన్న నిబంధనలు ఉన్నప్పటికీ, కొన్ని ఇళ్లలో స్వగృహ ఫుడ్స్, పిండి వంటలు, డ్రైఫ్రూట్స్ తదితర వ్యాపారాలు బహిరంగంగానే సాగుతున్నాయి. మున్సిపాలిటీ, గ్రంథాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న క్వార్టర్ల వద్దే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వ్యాపారాలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులకు కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అలాగే కేటాయించిన క్వార్టర్లలో పైకప్పు రేకులు మార్చుకోవడం మినహా ఇతర మరమ్మతులకు అధికార అనుమతి తప్పనిసరి. అయితే స్వాగత్ గ్రాండ్ హోటల్ నుంచి మున్సిపాలిటీ వైపు వెళ్లే మార్గంలో ఒక క్వార్టర్‌ను పూర్తిగా తొలగించి కొత్త నిర్మాణం చేపట్టినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే తరహాలో క్వార్టర్ల పరిధిలోని చెట్లను నరికి వేస్తున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నా యని సమాచారం. ఫారెస్ట్ శాఖతో పాటు ఎన్ఎస్‌పీ అధికారుల అనుమతి అవసరమైనప్పటికీ, ఎలాంటి అనుమతులు లేకుండానే చెట్లు మాయమవుతున్నాయని చెబుతున్నారు. సంబంధిత ఏఈ, డీఈ, ఈఈల దృష్టికి విషయాలు వెళ్లినా చర్యలు లేకపోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

**వేలల్లోనే అద్దె బకాయి**
క్వార్టర్ల అద్దెలు చెల్లించే విషయంలో ఉన్నతస్థాయి అధికారులు సహితం సక్రమంగా అద్దె చెల్లించకపోవడం అశ్చర్యకరం. మొన్నటిదాక సబ్ కలెక్టర్ నివాసం ఉన్న నేడు ఆర్డివో నివాసం ఉండే క్వార్టర్ అద్దె, ప్రస్తుత డిఎస్‌పి కార్యాలయంకి సంబందించిన అద్దె వేలల్లోనే బకాయి ఉన్నట్లు సమాచారం. ఇకపై ఎన్ఎస్ పీ ఉన్నతాధికారులయినా స్పందించి క్వార్టర్ల అక్రమ కేటాయింపులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




**జనంసాక్షి కథనానికి స్పందన..**

## విద్యుత్ తీగలపై ఫ్లెక్సీ తొలగింపు!

**నార్కట్‌పల్లి - అద్దంకి హైవేపై తప్పిన ప్రమాదం**

**రంగంలోకి దిగి సమస్యను పరిష్కరించిన విద్యుత్, పంచాయతీ సిబ్బంది**

**ఊపిరి పీల్చుకున్న మాడుగులపల్లి ప్రజలు, వాహనదారులు**

వార్తా లోపలి పేజీలో



## అన్ని గ్రామాల రోడ్లకు మహర్దశ

**రాష్ట్ర నీటిపారుదల & ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెంలో రూ 10 కోట్లతో నిర్మాణం చేసిన మేళ్లచెరువు నుండి చింతిర్యాల వరకు బీటీ డబుల్ రోడ్డుకు శనివారం రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. తదుపరి మాట్లాడుతూ కొత్తగా వచ్చి ఏర్పడిన చింతలపాలెం మండలంలో గతంలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు సరిగ్గా లేవని ఇప్పుడు మిగతా 3లో





## చండూరు ఎఫ్ ఎస్ సి ఎస్ నూతన చైర్మన్‌గా .. చెరుపల్లి ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక!

**చండూరు, జూన్ 20 (జనంసాక్షి)**

చండూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఎఫ్ ఎస్ సి ఎస్) నూతన చైర్మన్‌గా గట్టుప్పల్ గ్రామానికి చెందిన డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో చైర్మన్‌గా వ్యవహరించిన కోడి సుష్మ.. చండూరు మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నిక కావడంతో తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో శనివారం చండూరు ఎఫ్ ఎస్ సి ఎస్ నాన్-అఫీషియల్ సభ్యుల నుండి ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకునే ప్రక్రియను సంబంధిత సహకార శాఖ అధికారులు నిర్వహించారు.ఎన్నిక జరిగిందిలా..జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశాల మేరకు ఎఫ్ ఎస్ సి ఎస్ అధికారులు ఈ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు. చండూరు సహకార సంఘంలో మొత్తం 13 మంది డైరెక్టర్ల స్థానాలు ఉన్నాయి. అయితే గట్టుప్పల్‌కు చెందిన డైరెక్టర్ దుబ్బ రాములు డిఫాల్టర్ కావడం, మాజీ చైర్మన్ కోడి సుష్మ కౌన్సిలర్‌గా ఎన్నికై రాజీనామా చేయడంతో.. ప్రస్తుతం ఓటు హక్కు ఉన్న డైరెక్టర్ల సంఖ్య 11కు చేరింది.ఈ ఎన్నికలో చైర్మన్ అభ్యర్థిగా చెరుపల్లి ఆంజనేయులు పేరును ప్రతిపాదించగా, ప్రస్తుతం ఉన్న 11 మంది డైరెక్టర్లలో 8 మంది డైరెక్టర్లు ఆయనకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ ఆమోదం తెలిపారు. మెజారిటీ సభ్యుల మద్దతు లభించడంతో చెరుపల్లి ఆంజనేయులు చైర్మన్‌గా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు.నూతన చైర్మన్‌గా ఎన్నికైన చెరుపల్లి ఆంజనేయులుకు మాజీ చైర్మన్ కోడి సుష్మతో పాటు సహకార సంఘం డైరెక్టర్లు, చండూరు మండల, పట్టణ ప్రముఖులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ డీసీసీబీ మాజీ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, అలాగే చండూరు మండల, పట్టణ స్థాయి ముఖ్య నాయకులు, సహకార సంఘ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మదర్సా మిస్బ్ ఉల్ ఉలూమ్ , జమియత్ ఉలేమా-ఏ-హింద్ దేవరకొండ ఆధ్వర్యంలో సర్ పై అవగాహన సదస్సు



**దేవరకొండ, జూన్ 20(జనంసాక్షి)**

దేవరకొండలో మదర్సా మిస్బ్ ఉల్ ఉలూమ్ మరియు జమియత్ ఉలేమా-ఏ-హింద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సర్ (సర్) పై అవగాహన సదస్సు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ప్రాంతానికి చెందిన మైనార్టీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్ కు సంబంధించిన అంశాలపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా వక్తలు సర్ యొక్క ప్రాముఖ్యత, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తమ హక్కులు మరియు బాధ్యతల గురించి వివరించారు. మైనార్టీ ప్రజలు చైతన్యవంతులై ప్రభుత్వ నిబంధనలు, ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు సందేహాలను నివృత్తి చేసుకొని, ఇటువంటి అవగాహన సదస్సులు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర వి.ఐ.పీల మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టీ.పీని ఇతరులకు తెలుపకుడదని, జాగ్రత్తలు వహించాలని సూచించారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గాంధీజీ విద్యాసంస్థలు

**చండూరు, జూన్ 20 (జనంసాక్షి)**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు గాంధీజీ విద్యాసంస్థల్లో విద్యార్థులతో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణా యామాలు చేసి యోగా యొక్క విశిష్టతను చాటిచెప్పారు.గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ..., యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు శారీరకంగా దృఢంగా, మానసికంగా ప్రశాంతంగా ఉండాలంటే యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు యోగా మాస్టర్ బోడ సాయిరాం ఆధ్వర్యంలో ముందుగా శరీరాన్ని సిద్ధం చేసే వార్మ్-అప్ వ్యాయామాలు నిర్వహించారు. అనంతరం తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, భుజంగాసనం, వజ్రాసనం, పద్మాసనం వంటి వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు. అలాగే ప్రాణాయామం, అనులోమ- విలోమం, భ్రమరి వంటి శ్వాస వ్యాయామాలను చేసి యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగా ఎంతగానో దోహదపడుతుందనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమం లో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న , ప్రిన్సిపల్ జానీ, ప్రైమరీ ప్రిన్సిపల్ పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.






## ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరెణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రక్షణ శాఖలో పైలట్ గా సేవలందించి తర్వాత రాష్ట్రపతి భవన్ లో అధికారిగా పనిచేసి, రాజీవ్ గాంధీ సలహా మేరకు కోదాడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా రాజకీయాలలో ప్రవేశం చేశారని అన్నారు.నాటి నుండి ప్రతి ఎన్నికల్లో గెలుపొందుతున్నారని, టీపీసీసీ అధ్యక్షునిగా పని చేశారని అన్నారు.నేడు రాష్ట్రంలో క్యాబినెట్ మినిస్టర్ గా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని, వేల కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు చేపట్టి జిల్లాను సస్య శ్యామలం చేస్తున్నారని అన్నారు.సీనియర్ నా యకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు మంత్రిగా పని చేశారని, కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘమైన సేవలు అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భైరు వెంకన్న గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షు రాలు వేములకొండ పద్మ, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్లు నాగుల వాసు, సయ్యద్ తన్వీర్ హుస్సేన్, చిలుముల సునీల్ రెడ్డి, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్, కుంభం రాజేందర్, గుణగంటి హేమ సతీష్, పిల్లల భవాని రమేష్ నాయుడు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, నాయకులు అక్కినేపల్లి జానయ్య, గడ్డం వెంకన్న, సాజిద్ ఖాన్, చెంచల నిఖిల్,నరేందర్ నాయుడు, మన్సూర్ ఆర్ట్, ఇజ్రార్ అహ్మద్, నీడ్స్ సాజిద్, గుణగంటి సైదులు, సతీష్, నిరన్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.



## వృత్తిలో గాయపడిన గీత కార్మికుడు

### కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(కానా) ఆర్థిక సహకారం అందజేత

**మోటకొండూర్, జూన్ 20(జనంసాక్షి):-**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రనికి చెందిన గీత కార్మికుడు గడ్డం యాదగిరి గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడడం జరిగింది. తనకు తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఇటీవల ఇంటికి రావడం జరిగింది. ఇతనిపైనే కుటుంబం ఆధారపడి ఉన్నందున తన వృత్తి చేసే పరిస్థితి లేనందున తన ఆరోగ్యానికి చికిత్స నిమిత్తం కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ ని సహకారం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగానీ జయరాములు విజ్ఞప్తి మేరకు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ ప్రతినిధి నాతి గణేష్ ద్వారా అట్టి ఆర్థిక సహకారాన్ని ఈరోజు వారి కుటుంబ సభ్యులు సమక్షంలో గీత కార్మికుడు గడ్డం యాదగిరి గౌడ్ కు కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు . స్థానిక గీత సొసైటీ అధ్యక్షులు గాజుల బాలరాజు గౌడు ల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వృత్తిలో గాయపడిన మరణించిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా తాడి కార్పొరేషన్ నుండి తక్షణ సాయం నిలిపివేసిన క్రమంలో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక సహకారం చేస్తూ భరోసా కల్పిస్తున్నందుకు



కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున గీత కార్మికుల తరఫున కుటుంబ సభ్యుల తరఫున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ ప్రస్తుత డైరెక్టర్ తండ పాండురంగయ్య గౌడ్. సంఘం ఉపాధ్యక్షులు లోడే ఉప్పలయ్య. దూడల కొమరయ్య. తండా రాములు. గాజుల వెంకట్. వంగాల చిన్న మల్లేశా. గడ్డం జహంగీర్. దూడల శ్రీనివాస్. గడ్డం శ్రీనివాస్. గడ్డం చిన్న వెంకట్ . గడ్డం కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ ప్రారంభించిన బండిపాడు ప్రాథమిక పాఠశాల

❍ గ్రామ ప్రజల సహకారంతోఎట్టకేలకు తెరుచుకున్న బండిపాడు స్కూలు - గ్రామ సర్పంచ్ జి.రమాదేవి రవి నాయక్

❍ మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ వారి కృషిని అభినందించిన గ్రామ యువత ప్రజలు - పిల్లల భవిష్యత్తు విద్యతోనే జీవితం ముందడుగు

**కామేపల్లి,జూన్ 20 (జనంసాక్షి):**
కామేపల్లిమండల పరిధిలోని లోని.రుక్కీతండా గ్రామ పంచాయతీ గిరిజన ఏజెన్సీ పరిసర ప్రాంతమైన హ్యాబిటేషన్ బండిపాడు ప్రాథమిక పాఠశాల గత ఐదు సంవత్సరాలుగా మూత పడి.ఉండి ఉన్న బండిపాడు ప్రభుత్వ పాఠశాల ను కామేపల్లి మండల విద్యాశాఖాధికారి జి వెంకట్.గ్రామ సర్పంచ్ జి రమాదేవి పాఠశాలను తిరిగి పునర్ ప్రారంభించేందుకు పట్టుదల వారి కృషి తో చేస్తున్న శ్రమకు తగ్గ ఫలితంగా గుర్తించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి జ్యోతి తో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లల ను సర్వే చేసి గుర్తించి వారి తల్లితండ్రుల దగ్గర వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు లో తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్య బోధనకు పంపించాలని వారికి కోరారు బడిఈడు గల పిల్లల తల్లిదండ్రులను చైతన్య పరిచారు. పాఠశాలకు డిప్యూటేషన్ పై కేటాయించబడిన ఉపాధ్యాయుడు పి.రాములు.ఇకపై బండిపాడు ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్నాడు అని ఎంఈఓ వెంకట్ అనడంతో గ్రామ ప్రజలు సంతోషంతో మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. గ్రామం లోని బడి ఈడు పిల్ల లందరిని పాఠశాలకు పం పించాలని కోరారు. తల్లిదండ్రులు గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి ప్రతిజ్ఞ చేసి బడికి పంపించి తమ బాధ్యతలను తీరుస్తామని హామీ ఇవ్వడంతో పిల్లల తల్లితండ్రులు బడికి పంపిస్తామని స్పందించారు మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ తెలిపారు. ప్రాథమిక పాఠశాలకు అవసరమైన విద్యుత్,ఫ్యాన్లు, మంచినీరు, మరుగుదొడ్లు అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని గ్రామ పాఠశాలను పునరుద్ధరించుకుందామని గ్రామస్థులకు ఎంఈఓ గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం డి ఫజల్.సి ఆర్ టి ఎల్ చందులాల్.గ్రామ ఉప సర్పంచ్ పరమశెట్టి సాంబయ్య.వార్డు మెంబర్లు గుగులోతు మంగ్యా.జి కిషన్. గ్రామ పెద్దలు జె వెంకట్ రామ్. లాల్ సింగ్ యువకులు తల్లిదండ్రులు ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**తహాశీల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం**

**సంస్థాన్ నారాయణపురం. జూన్ 20 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపుమేరకు స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కొరుతూ ఈరోజు సంస్థాన్ నారాయణపురం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగింది. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జి.వో.272 సవరణ చేసి దొంగ బంగారం రికవరి కేసుల నుండి కాపాడలని, 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు రూపాయలు 5వేలు పెన్షన్ ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార మండల అధ్యక్షులు దాసోజు వెంకటా చారి. ప్రధాన కార్యదర్శి కొండోజు వెంకటేశ్వర్లు. కోశాధికారి కొండోజు భీష్మాచారి. ఉపాధ్యక్షులు రాచకొండ రమేష్ చారి. వజ్రాల వెంకటాచారి. జిల్లా గౌరవ అధ్యక్షులు సొల్లేటి యాదగిరి చారి. జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ యాదగిరి చారి.గౌరవ అధ్యక్షులు రాచకొండ నిరంజనచారి. కట్ల భాస్కరాచారి. కూరెళ్ళ జలంధరాచారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్ ఎం ను కలిసిన ఆర్టీసి -టీ యం యూ నాయకులు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



అశ్వద్ధామ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ మజ్దూర్ యూనియన్ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని డిపో కమిటీలు శనివారం ఆర్ ఎం నల్లగొండ తో పరిచయ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఆర్ ఎం జోష్నా యూనియన్ నాయకులతో మాట్లాడారు. ప్రయాణికుల పట్ల మర్యాద, అంకితభావంతో ఓపిక, సహనంతో విధులు నిర్వహించాలని ఆర్ఎం తెలిపారు.డిపోలో పనిచేస్తున్న కార్మికుల అందరి సమిష్టి కృషితోనే డిపో ముందంజలో వెళుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో టీ యం యూ డిపో అధ్యక్షులు ఎంజే ఖాన్,డిపో సెక్రటరీ జి . రాజేందర్ . జాయింట్ సెక్రెటరీ బండి యాదయ్య . గ్యారేజ్ సెక్రెటరీ వీ . శ్రీనివాస్ ( చంటి) కోశాధికారి నేనావత్ హరిలాల్ పాల్గొన్నారు.

జనం సాక్షి ,దేవరకొండ

# యోగ ఆరోగ్యపరంగా జీవనశైలిలో భాగం

**కోదాడ( జనం సాక్షి):**
ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడిని దూరం చేసుకుని, పరిపూర్ణ ఆరోగ్యాన్ని సాధించడానికి యోగా ఏకైక మార్గం అని యోగా నిపుణులు సిరికొండ శ్రీనివాస్ స్పష్టం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం కేవలం ఒక రోజు వేడుక కాదని, దానిని ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవనశైలిలో భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. యోగా అంటే కేవలం శారీరక వ్యాయామం లేదా శరీరాన్ని మెలితిప్పడం మాత్రమే కాదు. ఇది శరీరం, మనస్సు, మరియు శ్వాసను ఒకదానితోఒకటి అనుసంధానించే అద్భుతమైన ప్రక్రియ.క్రమం తప్పకుండా యోగా, ధ్యానం ,ప్రాణాయామం చేయడం వల్ల మెదడుపనితీరు మెరుగవుతుంది. నిత్య జీవితంలోఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు, ఆందోళనలు తొలగిపోయి మనసు ప్రశాంతంగా



మారుతుందని తెలిపారు.యోగ సాధన ద్వారా శరీరంలో హార్మోన్ల సమతుల్యత ఏర్పడి పలు దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో పేరుకుపోయిన అనవసర కొవ్వు కరిగి, బరువు తగ్గాలనుకునే వారికి యోగా చక్కని పరిష్కారం చూపుతుంది. మధుమేహం థైరాయిడ్, రక్తపోటు వంటి సమస్యలు అదుపులోకి వస్తాయి.గంటల తరబడి కూర్చుని పనిచేసే వారికి వచ్చే దీర్ఘకాలిక వెన్నునొప్పి తగ్గుతుంది. అలాగే నిద్రలేమి సమస్య దూరమై ప్రశాంతమైన నిద్ర పడుతుంది.



# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాని కి మొక్కజొన్న రైతులు నాయకుల పాలాభిషేకం

**కామేపల్లి,జూన్ 20 (జనం సాక్షి):**
కామేపల్లి మండల పరిధిలోని కొత్త లింగాల గ్రామపంచాయతీ సమీపంలోని క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి విగ్రహం వద్ద కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్వారంలో శనివారం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకున్న నిర్ణయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టే అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను ఆర్థిక సామాజిక రంగంలో అనేకరకాలతో చేపట్టే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముందుకు వచ్చి కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులను కార్యకర్తలను అభిమానులను సూచించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గింజల నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన అన్ని రకాల పంటకు గిట్టుబాటు మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు ఆ కేంద్రాల ద్వారా రైతులకు నష్టం కలగకుండా ఎటువంటి దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రతి గింజను కొనుగోలు చేసి వారి అకౌంట్లో నగదును జమ చేసినందుకు రేవంత్ రెడ్డి క్యాబినెట్ కు మండల కాంగ్రెస్ నాయకులు రైతుల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంచి టపాసులు పిలిచి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియపరిచారు ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర రైతాంగానికి అనేక సంక్షేమ పథకాల అమలు పరుస్తూ రైతును రాజు చేయాలని , వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ సన్న వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్ ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని ఏకకాలంలో రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం, రైతుబంధు ఇవ్వటంతో పాటు రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయటంతో పాటు, వ్యవసాయ రాయితీ పరికరాలు,ఎక్కడ లేనిది మన రాష్ట్రంలో రైతు కమిషన్ ఏర్పాటు చేసిన రైతు పక్షాన నిలబడటం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ సంవత్సరం లక్షలాది ఎకరాలలో మొక్కజొన్నలు పంటలు పండించిన రైతులు దళాలు చేతిలో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ప్రతి గింజను కొనుగోలు చేసి రైతుల ఖాతాలో నగదును జమ చేయటం జరిగిందని,అలాగే ఈ మండలంలో అదనంగా మొక్కజొన్న కేంద్రాన్ని ఏర్పాటుచేసి,మరో సబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్డ రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,ఇల్లందు నియోజక వర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య. కృషి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు అలాగే రేవంత్ రెడ్డి క్యాబినెట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇట్ట శ్రీనివాసరావు,సునీత మంగిలాల్,భూక్య బలరాం నాయక్,మా లోతు రామచందర్, కిన్నెర సుజాత నాగయ్య,బానోతు కమల,ఉప సర్పంచ్లు మల్లెల వసంతరావు , గరిక గోపి, రేగళ్లరాము,సిద్ధ బోయిన అనిల్, దేవుళ్ళ రామకృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర మాలోతు భావు సింగ్, కిసాన్ సెల్ అధ్యక్షులు వరి కొల్లు సైదులు, నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య,బొడ్డు లక్ష్మీనారాయణ,భూక్య శ్రీరామ్,మాజీ సర్పంచ్ దారావత్ బాలు,మాజీ సర్పంచ్ సపవటు శంకర్, తోటకూరి శ్రీను, వల్లభనేన్ అశోక్, శిలాసాగర్ నాగేశ్వరరావు,కోలా వెంకటేశ్వర్లు,ఎస్.కె దస్తగిరి,కనకపుడి వీరస్వామి, జాజిరిరాము,కిరణ్, రాయల విజయ్, తుమ్మలపల్లి రామయ్య,ఎరుకల రమేష్,హెచ్ బ్రహ్మం, బొందల వెంకట్, సురేష్,భూక్య మోహన్,ఆలోతు. లక్కు,బత్తుల కృష్ణ, జక్కంపూడి శ్రీను, బానోతు బాబు, భూక్య బాలు, బానోతు చిన్న,ఎస్.కె హుస్సేన్,దేవుళ్ళ నాగేశ్వరరావు, ఉండాడి రాములు. మధ్యాహ్నపు రమేష్, లచ్చిరాం,సంతోష్, బాలు,జగనా బాలు, నాగ,సొసైటీ డైరెక్టర్ హర్దార్ కిషన్,బాసు నాయక్,మాజీ సర్పంచ్ మోహన్ లాల్, కొనకంచినాగేశ్వరావు, మేకల అశోక్, దేవుండ్ల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు



# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

## ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి

**ఖమ్మం రూరల్, జూన్ 20 (జనంసాక్షి)**
అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా,రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి అర్హుడికి అందేలా చూడడంతో పాటు, పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఖమ్మం రూరల్ మండలం తహసిల్దార్ వినయేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతను మరింత బలోపేతం చేయడంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.
శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం రూరల్ మండలంలోని 101 పోలింగ్ కేంద్రాలకు చెందిన బీఎల్‌వోలు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ,






క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన ధృవీకరణ పత్రాల ఆధారంగా అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడంతో పాటు, మృతి చెందినవారు, ద్వంద్వ నమోదులు, అనర్హుల పేర్లను నిబంధనల మేరకు తొలగించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు.
ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బీఎల్‌వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజాప్రతినిధులు ప్రజల్లో అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా సహకరించాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, దానిని ప్రతి అర్హుడికి అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.
అనంతరం ఎన్నికల అధికారులు ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, ధృవీకరణ విధానం, ఆన్‌లైన్ సేవల వినియోగంపై బీఎల్‌వోలు, బీఎల్ఏలకు సవివరంగా అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీ రవీందర్, ఆర్ఐ జానీ, జీపీఓ కోటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**కల్లూరు జూన్ 20(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాలుగో రాష్ట్ర మహాసభలు ఈనెల 23, 24 తేదీలలో హైదరాబాదులోని కాటేదాన్ రాజేంద్రనగర్ లో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మహాసభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో సుమారుగా 90వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, ఎన్ ఎమ్ ఆర్, పిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ శ్రమ దోపిడీ వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వపరంగా కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000 నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలుపరచాలని పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పండుగ వారాంతపు సెలవుతో కూడిన సెలవులు అమలు చేయాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర మహాసభ లో నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికుల జిల్లా కార్యదర్శి వజేర్మియా కార్మిక సంఘ నాయకులు మణిరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నాగయ్య కాంగ్రెస్ పార్టీ పట్ల చూపిన

# అంకితభావం నిబద్ధత ఎంతో గొప్పది


## నాగయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**మధిర, జూన్ 20 (జనంసాక్షి):**
మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ యడ్లపల్లి నాగయ్య ఇటీవల మరణించిన విషయం విదితమే.శనివారం ఆయన సంస్కరణ సభ దెందుకూరులో జరిగింది.ఈ కార్యక్రమానికి పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,హాజరై, నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్కరణ సభలో దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ,నాగయ్య కాంగ్రెస్ పార్టీ పట్ల చూపిన అంకితభావం,నిబద్ధత ఎంతో గొప్పదని.గ్రామంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఆయన అందించిన సహకారం,క్రమశిక్షణతో కూడిన రాజకీయ ప్రస్థానం ప్రతి కార్యకర్తకు ఆదర్శం అని అన్నారు.వారి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, జిల్లా జనరల్ సెక్రటరీ పులిబండ్ల చిట్టిబాబు, దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు,గ్రామ శాఖ అధ్యక్షులు వూట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.బోడెపుడి గోపీనాథ్,రాయల ప్రసాదు, సూర్యదేవర కోటేశ్వరరావు,దూదేకుల జానీ,వివిధ హోదాల్లో ఉన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నాగయ్యకి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలకు గుర్తింపు : ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ, జూన్ 20 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని, పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే వారికి సముచిత గుర్తింపు తప్పకుండా లభిస్తుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా చంద్రుగొండ మండలానికి చెందిన బెండాలపాడు గ్రామానికి చెందిన ఫజల్ బక్ష్ నియమితులైన సందర్భంగా శనివారం జారే ఆదినారాయణను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జారే ఆదినారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి నిరంతరం కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలను పార్టీ అధిష్టానం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తోందన్నారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే వారికి సంస్థాగత



పదవులు దక్కడం ఆనందదాయకమని పేర్కొన్నారు.జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఫజల్ బక్ష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మరింత చురుకుగా పనిచేస్తానని తెలిపారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్యాం లో ముంపుకు గురైన పెద్ద గుమ్మడం

# గ్రామస్తులకు ఇందిరమ ఇండ్లు ఇవ్వాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం

**పి.ఏ.పల్లి,జూన్ 20(జనంసాక్షి):**
పి.ఏ.పల్లి మండలం పెద్దగుమ్మడం గ్రామం గతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్యాం లో ముంపుకు గురి అయింది.65 సంవత్సరాల క్రితం సుమారుగా ఎస్సి కుటుంబాలు 40,ఇతర కుటుంబాలు 10 వీరు గతంలో ఇళ్ళు,వ్యవసాయ భూములు కోల్పోయారు.వీరికి దామచర్ల గ్రామంలో ప్రభుత్వం గతంలో ఇండ్ల స్థలాలు కేటాయించారు.వీరికి ఇండ్ల స్థలాలు కేటాయించిన స్థలంలో ప్రైవేట్ కంపెనీలు,భూస్వాములు కబ్జా చేయడంతో సుమారుగా 50 కుటుంబాలు రోడ్డున పడ్డాయి.పేద ప్రజల పక్షాన పెద్ద గుమ్మడం సర్పంచ్ బొమ్ము వెంకటేష్ శనివారం నాడు దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ దృష్టికి తీసుకువచ్చాడు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెం.139 లో 8 ఎకరాల భూమిని పేద ప్రజలకు కేటాయించి వారికి ఇందిరమ్మ ఇండ్లు



కల్పించాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ కు వినతిపత్రం సమర్పించారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో నేత్రపర్వంగా యోగా దినోత్సవం

**○కనువిందు చేసిన విద్యార్థుల యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం**

**○పలు యోగ భంగిమలతో చిన్నారులలో వెల్లివిరిసిన ఆనందోత్సవాలు**

**ఖమ్మం, జూన్ 20, (జనంసాక్షి) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ ముందస్తు సంబరాలను శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం లను నిర్వహించి హుషారుగా గడిపారు. విద్యార్థులు పలు రకాల యోగాసన భంగిమలను వేసి, 12 రకాల సూర్య నమస్కారాలను ప్రదర్శించారు. యోగా గురువు సూచనల మేరకు ధ్యానం ను నిష్టగా నిర్వహించారు. వివిధ రకాల యోగాసన భంగిమలతో పాఠశాల మైదానం కనువిందు చేసింది. ఈ సందర్భంగా యోగాసనాలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచానికి మన భారతదేశం ఇచ్చిన గొప్పకానుక యోగ అని తెలిపారు. యోగాసనాలు ప్రతి ఒక్కరిని నిత్యం ఉత్తేజకరంగా ఉంచుతుంది అని




తెలిపారు. మానసిక, శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు యోగా ధ్యానం ఉపయోగపడ తాయని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరికి తండ్రి గొప్ప హీరో అని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా విద్యార్థులందరికీ ఫాదర్స్ డే గ్రీటింగ్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు




సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా 'పీఎస్ఆర్' ట్రస్ట్

**○ 44 కుటుంబాలకు రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం..**

**○ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో ట్రస్ట్ వితరణ..**

**ఖమ్మం రూరల్,జూన్ 20 (జనంసాక్షి):** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గత నెల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కొండంత అండగా



నిలిచింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత,వార్డు కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శనివారం బాధిత కుటుంబాలను నేరుగా కలిసి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 44 కుటుంబాలకు ఒక్కో ఇంటికి రూ 10,000 చొప్పున నగదును పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న తమను ఆదుకునేందుకు మంత్రి పొంగులేటి, ట్రస్ట్ ప్రతినిధులు ముందుకు రావడంపై బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిశోర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్, గోనె భుజంగ రెడ్డి, వెంపటి రవి, వీరా రెడ్డి, మహేష్, భద్రకాళి, నూకల రామ్ మోహన్ రెడ్డి, రంజిత్ నాయక్, వెంకట నారాయణ, సాయి, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

# దోసపాటి వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం..

**మణుగూరు, జూన్ 20 (జనంసాక్షి):** తిరుమల తిరుమతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నిర్మించనున్న తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా ఎస్ కే టి గ్రూప్ చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. శనివారం మణుగూరు గుట్టమల్లారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... మణుగూరులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందులో భాగంగా అంతిమ రథ యాత్ర, వాహనాన్ని ఉచితంగా ఏర్పాటు చేశారు. పుర ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు బల్లలు ఏర్పాటుతో పాటు మండలంలోని ప్రముఖ ఆలయాలకు ప్రధాన దాతగా వ్యవహరిస్తున్నారు. మణుగూరు మండల ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన దోసపాటి వెంకటేశ్వరరావుకు అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద మంత్రోచ్ఛరణతో ఆశీర్వచనాలు అందించగా, పుర ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడవెండి విశ్వనాథగుప్తా, దుగ్గి సతీష్, దోసపాటి నాగేశ్వరరావు, చిత్తలూరి రమేష్ బాబు, కత్తి రాము, బండారు నర్సింహారావు, చిట్టూరి శేషుకుమార్, బొగ్గవరపు



మురహరి, మురళి, సంకా రాధాశ్యాం గుప్తా, సంకా శ్రీనివాసరావు, కందుకూరి సుబ్బారావు, బొడ్డు పుల్లారావు, వడియాల ప్రభాకరరావు,దింటకుర్తి బ్రహ్మయ్య, సుగ్గల భాను సంతోష్, సుగ్గల సూర్యం, కోటగిరి సందీప్, బచ్చు స్వరాజ్యరావు, వాసు, నరేందర్. కంకణాల వెంకటేశ్వరరావు, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి శ్యామ్, కొల్లూరి గౌరీ శంకర్, శ్రీరామ్ రాము, డాక్టర్ సమ్మయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

పినపాక, జూన్ 20(జనం సాక్షి): పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. యోగా ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు నిర్వహించారు. యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

# తెలుగు సినీ పరిశ్రమ తొలి గేయ రచయిత చందాల కేశవదాస్ 150 వ జయంతి ఘనంగా వేడుకలు

**కూసుమంచి, జూన్- 20 జనంసాక్షి :** తెలంగాణ ప్రాంత తొలివాగ్గేయకారుడు, కళాపోష కుడు, సాహితీవేత్త, నాటక రంగ పోషకుడు, నాటక రచయిత, కళాకారుడు, ఆయుర్వేద వైద్యు డు, చందాల కేశవ దాస్ 150వ జయంతి వేడుక మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఉన్న ఆయన సమాధి వద్ద కేశవ దాస్ కూతురి కొడుకు శ్రీనివాసరావు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేశవ దాస్ కూసుమంచి మండలంలోని జక్కేపల్లి గ్రామంలో జన్మించి తన తండ్రిగారి వృత్తి అయిన ఆయుర్వేద వైద్య వృత్తి కోసం మండలంలో నాయక్ గూడెం గ్రామంలో నివాసాన్ని ఏర్పాటు చేసుకొని చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలకు వైద్యాన్ని అందించేవారు ఆ క్రమంలో దాసుగారు తన చిన్ననాటి నుండే అనేక రంగాలలో నైపుణ్యత సాధించి ఒకపక్క నాటక రచయితగా ఉండి అదే నాటకాలలో తను కూడా పాత్ర పోషించడమే కాకుండా తెలంగాణ ప్రాంతంలో తొలి వాగ్గేయకారుడు గా ఆయన ఆరాధన శతావధాని ప్రసిద్ధి చెందారు ఆయన ఆరోజులలోనే అష్టావధాని, శతావధాని బిరుదాంకితుడై కాలక్రమేనా మద్రాస్ చేరుకొని అక్కడ నిర్మించే మూకీ సినిమాల తర్వాత వచ్చిన తొలి సినిమాకే తొలి గేయాన్ని అందించిన తొలి తెలుగు గేయ రచయిత గా ప్రసిద్ధికెక్కినాడు కాలక్రమేనా కాలం మారుతున్న తరాలు అంతరించిపోతున్న దాస్ చేసిన సేవలు మరుగున



పడక తప్పలేదు కానీ గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఆయన మనుమడు శ్రీనివాసరావు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ ప్రస్తుత తరానికి భావితరానికి ఆయన ఉనికిని చాటే విధంగా ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రభుత్వ సహకారం సరియైన రీతిలో అందకపోవడంతో ఆయన చేసిన సేవలు ప్రస్తుత తరానికి అందే పరిస్థితి లేదు.

ఈ రోజు కార్యక్రమంలో పాల్గొన్న అనేకమంది మాట్లాడుతూ కేశవదాసు యొక్క గొప్పతనాన్ని ఆయనకు ఉన్న పరిజ్ఞానాన్ని ఆయన నాటకాలకు సినీ రంగానికి సాహిత్యానికి చేసిన సేవలు కొనియాడారు. కేశవ దాస్ జయంతి వేడుకలు పాల్గొన్న వారిలో నాయకన్ గూడెం గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ, ఉప సర్పంచ్ మారోజు భీష్మాచారి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కంచర్ల వీరారెడ్డి, మాజీ మండల పరిషత్ సభ్యులు కొమురెల్లి ఆలింగా గోవిందరెడ్డి, సింగం దామోదర్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గొల్లపూడి వీరన్న, కేశవ దాస్ మనవళ్ళు శ్రీనివాసరావు, కేశవరావు, స్థానిక హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి , అధ్యాపకులు మండవ నరసయ్య, శ్రీనివాసరావు, వార్డు సభ్యులు గడ్డం ధనమ్మ, కంచర్ల పవన్ రెడ్డి, కంచరి కొండలు, కంచర్ల లక్ష్మారెడ్డి, మునగాల సింగిల్విండో చైర్మన్ రమేష్, అన్నార గూడెం గ్రామ పెద్దలు గుడిపూడి సుబ్బయ్య, మేదరమట్ల కోటేశ్వరరావు, నాయాకన్ గూడెం గ్రామ పెద్దలు బట్టుపల్లి కోటయ్య, టి మురళీధర్ స్వామి, కంచర్ల కళింగ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్ మరియు స్థానిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తాం

## కల్లూరు మినీ స్టేడియంలో చిన్నారుల క్రీడా పరికరాల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**కల్లూరు జూన్ 20 (జనంసాక్షి):**
ప్రజల ఆరోగ్య సంరక్షణ లో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్యులు,వైద్య సిబ్బంది నియమకంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తామని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ స్పష్టం చేశారు. కల్లూరు పర్యటనలో భాగంగా తొలుత ఇటీవల ప్రారంభించిన నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, కాన్పుల వివరాలు, ఓపి వివరాలు మౌలిక సదుపాయాలు, ఎంతమంది వైద్యులు , వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు తదితర అంశాల గురించి డిసిహెచ్ఓ కేశ గాని రాజశేఖర్ గౌడ్ ను, స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ రమేష్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం డిప్యూటేషన్ మీదనే వైద్యులు పనిచేస్తున్నారని, పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలని, ఎక్సరే, స్కానింగ్, ఈసీజీ, ల్యాబ్ లో మెటీరియల్, మార్చురీ లో రెండు ఫ్రీజర్ బాక్సు ఇతర మౌలిక సదుపాయాలు వంటి సౌకర్యాలు కల్పించాలని ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు.డి సి హెచ్ ఓ, స్థానికవైద్యులు తీసుకెళ్లారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎంపీ నిధులు కేటాయిస్తానని పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పూర్తిస్థాయిలో వైద్యుల నియమకం , ఇతర మౌలిక సదుపాయాల కల్పన, సిబ్బంది నియమాకం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం ఆవరణలో ఎంపీ నిధులు 10 లక్షల రూపాయలతో చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన క్రీడా పరికరాలు ఆట వస్తువులు అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మట్టారాగమై ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా, క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇదే సందర్భంలో మినీ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు, సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని క్రీడాకారులు ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. క్రీడా ప్రాంగణం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, డివైఎస్ఓ తుంబురు సునీల్ రెడ్డి,తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ పత్తిపాటినివేదిత, కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ సాయి కృష్ణా రెడ్డి, గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం నిర్వాకులు వ్యాయామ ఉపాధ్యాయులు పసుపులేటి వీర రాఘవయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, దాసరి సుధారాణి , గుండ్ల పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ చౌదరి, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ బొల్లం రామారావు, ఆళ్లకుంట నరసింహారావు, యాస శ్రీకాంత్, కాటేపల్లి కిరణ్ కుమార్, బైర్లకాంతారావు, తదితరులు పాల్గొన్నారు.











# రేపటి నుంచి ఎప్ సెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 20 (జనంసాక్షి)**
2026-27 ఇంజనీరింగ్ కళాశాలల ప్రవేశాలకు సంబంధించిన మొదటి విడత కౌన్సిలింగ్ సోమవారం నుంచి ఈనెల 29 వరకు కొనసాగుతుందని ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాల ఆడిటోరియంలో ఉదయం 9గంటలనుండి సాయంత్రం 6గంటలవరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందని వెల్లడించారు.విద్యార్థులు తాము నమోదు చేసుకున్న విధంగా స్లాట్స్ సమయానుసారం హాజరు కావాలని సూచించారు.ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఒక సెట్ జిరాక్స్ పత్రాలు సమర్పించాలని స్పష్టం చేశారు.స్లాట్ బుకింగ్ ఫాం హాల్ టికెట్ ర్యాంకు కార్డ్ ఎస్.ఎస్.ఎస్ మెమో,ఇంటర్ మార్కుల జాబితా,ఇంటర్ టీ.సి,నాల్గవ తరగతి నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్స్క్యాస్ట్ సర్టిఫికెట్/ఆదాయ ధ్రువీకరణ 2026 ఆధార్ తదితర సర్టిఫికెట్లు వెంట తీసుకురావాలని తెలిపారు. దూర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సమయపాలన పాటిస్తూ కౌన్సిలింగ్ ప్రక్రియ కు హాజరు కావాలని సూచించారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**తుర్కపల్లి, జూన్ 20 (జనం సాక్షి)**
తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కూరెళ్ళ గురవయ్య చారి, నల్లవెల్లి పోచమ్మ లు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల వెంకటేశం ,గ్రామ శాఖ అధ్యక్షుడు కోట జహంగీర్, ఉపాధ్యక్షుడు రొయ్యల మధుసూదన్, బోరెడ్డి హనుమంతరెడ్డి ,బోరెడ్డి మహిపాల్ రెడ్డి, బండారి యాదగిరి, ఎండి గౌస్, బొల్లారం జగదీష్ ,కూరెళ్ళ బాలకృష్ణ ,గోపాల్ , బండారి శ్రీను, ఆకుల అమరేందర్, కురెళ్ళ సత్యనారాయణ ,పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నేరేడుచర్ల (జనంసాక్షి )**
రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తూ వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి నాణ్యతతో కూడిన పనులు చేపిస్తూ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు చలసాని శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి రాచకొండ అజయ్ కౌన్సిలర్లు బొలిశెట్టి లక్ష్మయ్య, ఇంజమూరి శ్రీకాంత్, నన్నే పొంగ శ్రీనివాస్, కోఆప్షన్ ఖాదర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జ్యోతి బాబు, వల్లంసెట్ల రమేష్ బాబు, చలసాని రాజీవ్ , మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రమాదేవి,సర్పంచులు పారేపల్లి సత్యనారాయణ, బుర్రి శ్రీనివాస్,మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ లు, చింతమల్ల సైదులు, ఆకారపు వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను, సీనియర్ నాయకులు కట్ట కృష్ణారావు, కత్తి శ్రీనివాస్ రెడ్డి, పాండు నాయక్, గుంటూరు శ్రీను ,నర్సిరెడ్డి రంగారెడ్డి అనంత శ్రీను, కొత్తపల్లి సైదులు,మోదాల వెంకట సైదులు, కుంకు మోహన్ ,పగిడి నవీన్, కట్ట రాజీవ ,ఏడుకొండలు లీలామనుష్ రెడ్డి ,అఖిల్, భార్గవ్ సైదులు, తదితరులు పాల్గొన్నారు..



## త్రివేణి లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**ఖమ్మం, (జనంసాక్షి) :**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంలోని త్రివేణి పాఠశాల ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ప్రాంగణం లో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్యం, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఈ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "యోగ" భారతదేశం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప వరం అని,యోగ ద్వారా ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజు జూన్ 21 కావటం వలన,ఈ ప్రత్యేకతని పురస్కరించుకుని ఈ రోజుని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని 2014, సెప్టెంబర్ 27 న మన ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్య సమితి కి సూచించగా, 193 ప్రతినిధులు ఉన్న ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యులుగా ఉన్న దేశాలతో సహా 175 మంది 2014 లో ఆమోదించారు. మొదటి యోగ అంతర్జాతీయ దినోత్సవం 2015, జూన్ 21న జరుపుకున్నారని తెలియ జేశారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగా ని నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా ట్రైనర్ చైతన్య కిషోర్ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయుల తో వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి యోగా యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై పాఠశాల యాజమాన్యం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్,ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**○కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి**

**○మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, తన్నీరు మల్లికార్జున్ రావు**







**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పేద ప్రజల ఆశాజ్యోతి, నియోజకవర్గ ప్రజలందరి సంక్షేమం కోరే అందరివాడు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, తన్నీరు మల్లికార్జున్ రావు అన్నారు. శనివారం హుజూర్ నగర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా సెంటర్ లో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో విద్యా, వైద్యం, ఉపాధి అభివృద్ధి సంక్షేమ రంగాలతో పాటు వందేళ్లు చరిత్రలో నిలిచిపోయేలా ఉండి, నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు యరగాని నాగన్న గౌడ్, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, సాముల శివారెడ్డి, కోతి సంపత్ రెడ్డి, గూడెపు శ్రీనివాస్, ఎండి అజీజ్ పాషా, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, సుంకరి శివరాం, జక్కుల నరేష్, జక్కుల మల్లయ్య, ముషం సత్యనారాయణ, పులిచింతల వెంకట్ రెడ్డి, సమ్మెట సుబ్బరాజు, బెల్లంకొండ శ్రీను, జె.ఎస్.డి సైదులు, చప్పిడి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి

**నూతనకల్ జూన్ 20(జనంసాక్షి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం స్థాపించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో లబ్ధిదారుడు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసి ఆయన మాట్లాడారు మండలంలో అర్హులైన ప్రతి పేదవాడికి రెండో విడతలు ఇల్లు మంజూరుకు శాసన సభ్యులు మందుల సామెల్ కృషి చేస్తున్నారు గత ప్రభుత్వంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల లింగయ్య మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్ ఉప సర్పంచ్ గంట నాగమణి అయోధ్య మల్లారెడ్డి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత జానారెడ్డి



**హాలియా జనంసాక్షి జూన్ 19**


అభివృద్ధి ప్రదాత జానారెడ్డి అని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి అన్నారు శనివారం నాడు మాజీ సీ.ఎల్పీ నేత పెద్దలు కుందూరు జానారెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనుముల ప్రాథమిక పాఠశాల నందు కేక్ కటింగ్ చేసి అనంతరం స్కూల్ విద్యార్థులకు పండ్లు, మరియు పుస్తకాల పంపిణీ చేసిన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రా రెడ్డిఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు, కౌన్సిలర్స్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల ఏసు రాజు, మాజార్ మైనుద్దీన్, చెరువుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దీపావత్ ప్రసాద్ నాయక్, ఎడవెల్లి మేరి రంజిత్, కుకడాల ఆంజనేయులు, నామని సుధాకర్, పోలి మధుసూదన్ పుర ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**సంస్థాన్ నారాయణపురం జూన్ 20 (జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నారాయణపురం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర యోగ డే ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగ డేని పురస్కరించుకుని కామన్ యోగ ప్రోటోకాల్ యోగా ఆసనాలను ప్రాణాయామాలను విద్యార్థిని విద్యార్థులతోటి చేపించి యోగ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా పిల్లలకు వివరించడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ యోగా అనేది జీవితంలో భాగం చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని పిల్లలు చిన్నప్పటినుండే దీనిని అలవాటు చేసుకుని ప్రతిరోజు యోగా ఒక గంట సమయాన్ని కేటాయించి చేస్తే ఏకాగ్రతను జ్ఞానాన్ని విద్యార్థులు పొందగలరని, అదే విధంగా యోగా ప్రతిరోజు జీవితంలో భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఏ కవిత మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆయుష్ డిపార్ట్మెంట్ నుండి ప్రతిరోజు యోగా కార్యక్రమాన్ని ఉచితంగా అందిస్తున్నామని దీనిని గ్రామ ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఏ కవిత, ప్రధానోపాధ్యాయులు రమణి, యోగా శిక్షకులు సిలివేరు సైదులు,బొడ్డుపల్లి సైదులు, వార్డు మెంబర్లు మందుగుల బాలకృష్ణ, సురపల్లి వెంకటేష్, బలుగూరి శివ,చిలువేరు రమ్య శంకర్, స్థానిక ప్రజలు, ఉప్పల నాగరాజు, బద్దుల మురళి యాదవ్ మాధగోని శంకర్,శిఖలమెట్ల సురేష్, రాపర్తి సందీప్, పాఠశాల ఉపాధ్యాయులు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకుని ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య







**యాదగిరిగుట్ట జూన్ 20 (జనంసాక్షి)**

తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. వారికి ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారికి వేద ఆశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు. దర్శనానంతరం యాదగిరిగుట్ట పట్టణంలోని ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. పేద కుటుంబానికి రూ.5 లక్షలు లభించాలంటే చాలా కష్టంగా ఉన్న రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం చేసుకునే పేదలకు రూ.5లక్షలను ఇస్తుందన్నారు. పేదల కలలను ఇందిరమ్మ పథకం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి నిజం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యా, వైద్యంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే విద్యాలయాలను బాగు చేయడంతో పాటు విద్యార్థులకు మంచి యూనిఫామ్, బోజనం, బ్రేక్ ఫాస్, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న బోజనం వంటి పథకాలను తీసుకువచ్చామన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలని, ప్రయివేట్ పాఠశాలల్లోకి వెళ్లి అప్పుల పాలు కావొద్దని సూచించారు. రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థులే అధిక మార్కులు సాధించారని, ములుగు లాంటి మారుమూల ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చినట్లు గుర్తి చేశారు. ప్రభుత్వ విద్యాలయాలను బలోపేతం చేయాలని, పేదలకు ఆర్థిక భారం తగ్గించాలన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా మహిళ భవనాలు ప్రారంభించుకున్నది ఆలేరు నియోజకవర్గంలోనే అన్నారు. రాష్ట్రంలో త్వరగా వర్షాలు పడి, మంచి పంటలు పండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకి స్వాగతం పలికిన కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 20 (జనం సాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో భాగంగా పాల్గొనడానికి వచ్చిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మొక్కను అందించి స్వాగతం పలికారు.అనంతరం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# హుజూర్ నగర్ మున్సిపాలిటీలో ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** హుజూర్ నగర్ మున్సిపాలిటీలో భారీ ఎత్తున రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 119 నియోజకవర్గాలలో హుజూర్ నగర్ నియోజకవర్గనీ అభివృద్ధి దిశగా ముందడుగులో ఉందని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధిలో మొదటి స్థానంలో హుజర్ నగర్ నియోజకవర్గం ఉండడం ఖాయమని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హుజూర్ నగర్ పట్టణంలో రామస్వామి గుట్ట దగ్గర దేవాదాయ భూములలో ప్రజల అవసరార్థం 2160 ఇల్లు నిర్మించి పేదలకు పంచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నవి అని, విద్యార్థుల కోసం నూతనంగా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల తరగతుల గదులను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా రామస్వామి గుట్ట వద్ద ఐటిఐ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఆరోగ్యం విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం కూడా గొప్ప విషయమని, హుజూర్ నగర్ కు మణి దీపంగా ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసి భారీ వాహనాలు పట్టణంలో రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని, రాబోయే రోజుల్లో హుజూర్ నగర్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సిబ్బందికి లంచ్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, ఎస్సై బలరాం రెడ్డి, కౌన్సిలర్లు నాగలక్ష్మి చంద్రశేఖర్, పులిచింతల వెంకట్ రెడ్డి, చేన్నగాని సైదులు, వల్లపు దాసు కృష్ణ, ఎడ్ల విజయ్, జక్కుల మల్లయ్య, ధనమ్మ జైలు, సుష్మ మురళి, లలిత శ్రీనివాస్, దొంతి రెడ్డి పద్మ, అట్లూరి మంజుల, ఊహ సతీష్, కోలా ఉదయభాను, దగ్గుపాటీ కవిత బాబురావు, ప్రవీణ్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఏఈ వినోద్ కుమార్, అధికారులు సిబ్బంది ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.







# అన్ని గ్రామాల రోడ్లకు మహార్దశ

చింతలపాలెం మండలంలో పోలీస్ స్టేషన్,తహశీల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం మంజూరు చేయడం జరిగినది,పనులు పూర్తికావస్తునందున త్వరలో ప్రారంభో త్సవం చేసుకోవడం జరుగుతుందని, అలాగే మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్లు మంజూరు చేయడం జరుగుతుం దని అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా మండలంలోని చాలా గ్రామాలకు సాగునీరు అందించడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,ఆర్ అండ్ బి ఎస్ సి సీతారామయ్య, చింతలపాలెం తహసిల్దార్ రామకృష్ణారెడ్డి,డిసిసి జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి,డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి దొర్సల గోవింద రెడ్డి,గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి,స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సార్' యాప్‌పై బూత్ స్థాయి అధికారులకు అవగాహన..

## ముఖ్యఅతిథిగా హాజరైన గ మండల రెవెన్యూ అధికారి ఎన్. కరుణశ్రీ



**గుర్రంపోడు, జూన్ 20,(జనంసాక్షి)** గుర్రంపోడు మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) ప్రాంగణంలో శనివారం బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) 'సార్' యాప్ వినియోగంపై ఒక రోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుర్రంపోడు మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) ఎన్. కరుణశ్రీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఓటర్ల జాబితా నమోదు, మార్పులు, చేర్పులు,సవరణల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా మార్చేందుకు ఈ 'సార్' యాప్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క బూత్ స్థాయి అధికారి ఈ సాంకేతికతపై పూర్తి అవగాహన పెంచుకుని, క్షేత్రస్థాయిలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఆమె దిశానిర్దేశం చేశారు. సాంకేతిక లోపాలు రాకుండా యాప్‌ను ఎలా ఉపయోగించాలో అధికారులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ శిక్షణా శిబిరంలో డిప్యూటీ తాసిల్దార్ ఫరీదుద్దీన్, శిక్షకుడు ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు నజీర్, చెన్నకేశవులు పాల్గొని యాప్ పనితీరుపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు గోవర్ధన్, యాదగిరి, రామకృష్ణ, సందీప్, శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ ఈర్ల శివ, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బూత్ స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణకారుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**తుంగతుర్తి జూన్ 20 (జనంసాక్షి)** స్వర్ణకారుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి నియమించాలని మండల స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షులు కొల్లోజు సంతోష్ అన్నారు, శనివారం మండల కేంద్రంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ దయానందం కు అందజేసి మాట్లాడారు, ఉమ్మడి రాష్ట్రంలో స్వర్ణకారుల జీవిత పరిస్థితి అగమ్య గోచరమైందని ఉండేదని కనీసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన స్వర్ణకారుల జీవితాలు బాగుపడలేదని అన్నారు, నేడు పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు జువెలరీ ఏర్పాటు చేస్తూ మోసపూరిత ఆర్భాటపు ప్రచారాలు చేస్తూ స్వర్ణకారుల జీవితాలను దెబ్బతీస్తున్నారని అన్నారు, జీవో 272 ను సవరించి పటిష్టంగా అమలు చేస్తూ స్వర్ణకారులను దొంగ బంగారం నుండి రికవరీల నుండి రక్షించాలని అన్నారు, 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకార వృత్తిదారులకు గీత నేత కార్మికులకు ఇచ్చే విధంగా 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకారుల సంఘం ఉపాధ్యక్షులు పాండురంగా చారి కోశాధికారి రాజాపేట కిరణ్, కత్తు రోజు పూర్ణ చారి, కత్తు రోజు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులను నియంత్రించాలి: బిఆర్ఎస్వి

తుంగతుర్తి జూన్ 20 (జనం సాక్షి)

ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నాయకులు ఎంఈఓ బోయిని లింగయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యతరగతి, పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక ఉపశమనం కలిగించడమే లక్ష్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు తమిళనాడు తరహాలో తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గునిగంటి సంతోష్ గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, తడకమళ్ళ రవికుమార్, సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేష్, కొండగడుపుల శ్రీకాంత్, తడకమళ్ళ మధు తదితరులు పాల్గొన్నారు.

# జనం సాక్షి కథనానికి స్పందన..

# విద్యుత్ తీగలపై ఫ్లెక్సీ తొలగింపు!

**మాడుగులపల్లి, జూన్ 20 ( జనం సాక్షి):** మాడుగులపల్లి మండల కేంద్రంలో విద్యుత్ తీగలపై భారీ ఫ్లెక్సీ వేలాడుతూ ప్రమాదకరంగా మారిన ఉదంతంపై జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు తక్షణమే స్పందించారు. నార్కట్‌పల్లి - అద్దంకి మెయిన్ హైవేను ఆనుకొని, బస్టాండ్ నుండి కొత్తగూడెం వెళ్లే దారిలో ప్రమాదకర స్థితిలో విద్యుత్ లైన్లపై ఫ్లెక్సీ ఊడిపడి ఉన్న పరిస్థితిని 'జనం సాక్షి' పత్రిక ఎత్తిచూపిన విషయం తెలిసిందే వాహనదారులు, స్థానిక ప్రజల భయాందోళనలను కళ్లకు కట్టినట్లు ప్రచురించిన ఈ వార్తకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, స్థానిక గ్రామ పంచాయతీ యంత్రాంగం వెంటనే స్పందించారు.

వార్త ప్రచురితమైన కొద్ది గంటల్లోనే సిబ్బందిని అలర్ట్ చేసి, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. హైవే పక్కన రెండు లైన్ల (వైర్ల)పై వేలాడుతున్న ఆ భారీ ఫ్లెక్సీని సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలతో సురక్షితంగా కిందకు దించి, తొలగించారు వర్షాకాలం వేళ నిత్యం వేలాది వాహనాలు తిరిగే ప్రధాన రహదారిపై ముంచుకొస్తున్న పెద్ద ముప్పు తప్పడంతో మాడుగులపల్లి మండల ప్రజలు, కొత్తగూడెం దారిలో వెళ్లే ప్రయాణికులు పెద్ద ఊపిరి పీల్చుకున్నార ప్రజా సమస్యను సకాలంలో గుర్తించి అధికారులను కదిలించిన 'జనం సాక్షి' పత్రికకు, చొరవ చూపి సమస్యను తక్షణమే పరిష్కరించిన అధికారులకు స్థానికులు, వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు.


నార్కట్‌పల్లి - అద్దంకి హైవేపై పొంచి ఉన్న ప్రమాదం
విద్యుత్ తీగలకు వేలాడుతున్న ఫ్లెక్సీ
మాడుగులపల్లి, జూన్ 19 (జనంసాక్షి):
జనంసాక్షి
20 Jun 2026 - Page 6
https://epaper.janamsakshi.org/clip/503870

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- జర్నలిస్టుల పిల్లలందరికీ అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలి
- బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్

హుజూర్ నగర్, (జనంసాక్షి): హుజూర్ నగర్ పట్టణంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పలు ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అన్నారు. శనివారం హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్స్ పిల్లలకు కావాల్సిన పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్ లు అన్నీ కూడా స్కూల్ వాళ్ళ దగ్గరే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకు వస్తున్న యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి సైదా నాయక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్య అనేది అందరికీ చాలా ప్రామాణిక మైనదని, పేద ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిద్దాం అనుకుంటే అక్కడ సరైన కనీస సదుపాయాలు లేవనే ఉద్దేశంతో, పేద విద్యార్థుల తల్లిదండ్రులు కాయకష్టం చేసి రూపాయి రూపాయి కూడా పెట్టుకుని ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపించి వారు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నారని, దీనిలో భాగంగా వారు వారి పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపడం జరుగుతుందని, ఇదే అదనుగా భావించి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వారు విద్యను వ్యాపారంగా చేసి పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు వారి పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్ లను వీటన్నిటిని కూడా మా దగ్గరే కొనుగోలు చేయాలని వారిని బెదిరించడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలో ఆ స్థాయికి తగ్గట్టు క్రీడలకు మైదానం వంటి మౌలిక సదుపాయాలు కూడా లేనటువంటి పరిస్థితి, అలాగే వారు నడిపే స్కూల్ బస్సులకి కనీసం ఫిట్నెస్ కూడా ఉండడం లేదని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూళ్లను తనిఖీ చేసి నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నటువంటి అన్ని పాఠశాలల మీద చర్యలు తీసుకోవాలని విద్యాధికారిని కోరారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలందరికీ కూడా అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు పట్టణ కార్యదర్శి చుక్క హరీష్, సతి బలవంత్ సింగ్, హలీమ్, థామసమ్మ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.






నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని. హాలియా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టిపోలు కరుణాసాగర్ కలియుగ వెంకటేశ్వర స్వామి ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనంసాక్షి ,హాలియా



## జాతీయ లోక్ అదాలత్ లో

# 488 కేసులు పరిష్కారం

రామన్నపేట, జూన్ 20 (జనంసాక్షి): రామన్నపేట జ్యూరిస్డిక్షన్‌లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 488 కేసులు పరిష్కారం పొందాయి. రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి. సత్తయ్య సంయుక్తంగా కోర్టు హాళ్లలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా 2 సివిల్ కేసులు, 97 క్రిమినల్ కేసులు రాజీ ద్వారా పరిష్కరించబడ్డాయి. అదేవిధంగా బ్యాంకు, ప్రీ-లిటిగేషన్ మరియు ఇతర పిట్టి కేసులు కూడా కక్షిదారుల పరస్పర అంగీకారంతో పరిష్కారం పొందాయి. పిట్టి కేసులలో రామన్నపేట కోర్టు జ్యూరిస్డిక్షన్‌లో 378 కేసులు పరిష్కరించబడినట్లు న్యాయమూర్తులు తెలిపారు. రామన్నపేట జ్యూరిస్డిక్షన్‌కు సంబంధించిన రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగూడూరు సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల కేసులను లోక్ అదాలత్ ద్వారా వేగవంతంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే బ్యాంకు ప్రీ-లిటిగేషన్ కేసుల ద్వారా మొత్తం రూ. 6,54,583/- వసూలు చేయబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, క్షణిక ఆవేశాలు లేదా పరిస్థితుల ప్రభావంతో ఏర్పడిన వివాదాలపై దీర్ఘకాలిక న్యాయపోరాటాలకు వెళ్లడం కంటే, లోక్ అదాలత్ అనే రాజీమార్గాన్ని వినియోగించుకుని పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోకుండా ప్రజలు లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది, కోర్టుసిబ్బంది,సంబంధిత అధికారులు ,ఇతరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు లో మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

తుంగతుర్తి జూన్ 20 (జనం సాక్షి) ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు మాట ఇచ్చి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు, శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

రైతులు పండించిన వానకాలం ధాన్యం కొనుగోలులో మాటమార్చి మేం పండిన పంటనంత కొనుగోలు చెయ్యం. అని క్యాబినెట్ లో తీర్మానం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు, ఎన్నికలముందు మాయమాటలు చెప్పి గ్రామీ ణ రైతాంగం ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు మాటమార్చి మేం ధాన్యం కొనుగోలు చేయమని అనడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ఆనాడు కెసిఆర్ కేంద్రం ధాన్యం కొనడంలేదని చెప్పినప్పుడు ప్రతిపక్షం లో ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి రేవంతరెడ్డి కేంద్రం కొనకపోతే మీరెందుకు కోనరని ప్రశ్నించారని అన్నారు , మరి మీరెందుకు ఈరోజు కేంద్రం కొనమన్నంతే కొంటాము. మొత్తం కొనలేమని చెప్పడం ఏంటని ప్రశ్నించారు , వానకాలంలో పండిన పంటను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల రైతంగాన్ని సమీకరించి పోరాడతామని హెచ్చరించారు, యూరియా యాప్ తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు రైతంగానికి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు యాప్ లో బుక్ చేస్తున్నప్పటికీ షాపు యజమానులు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని అన్నారు ,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ ,మండల నాయకులు గోపగానిరమేష్. తడకమళ్ల రవికుమార్ మల్లేపకరాములు గడ్డం సోమేష్. బానోతు పూర్ణ నాయక్ గునిగంటి యాదగిరి మల్యాల రాములు సర్పంచ్ మనోజ్ గోపగాని వెంకన్న కొండగడుపుల వెంకటేష్. నల్లబెల్లి వెంకటేష్. కొండగడుపుల శ్రీకాంత్. తడకమళ్ల మధు. బొజ్జాసాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సులభంగా యూరియా

- యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం..
- హాలియా డివిజన్ పరిధిలో రైతులకు ఆన్‌లైన్ సౌకర్యం..

అనుముల, జూన్ 20 జనంసాక్షి: హాలియా విభాగ పరిధిలోని అనుముల, పెద్దవూర, గుర్రంపోడు, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, నిడమనూరు మండలాల రైతుల కోసం యూరియా నమోదు పద్ధతిని శనివారం కొత్తపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ విధానం ద్వారా రైతులు తమ భూమి వివరాలు, సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేసుకుని అర్హత మేరకు ఎకరానికి రెండు బస్తాల యూరియాను ముందస్తుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. దీనివల్ల యూరియా పంపిణీ మరింత పారదర్శకంగా, సులభంగా, వేగవంతంగా జరగనుందని అధికారులు తెలిపారు.వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా రైతులకు సకాలంలో ఎరువులు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ విధానం అమలుతో రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతంగా నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కలసాని చంద్రశేఖర్, హాలియా పురపాలక సంఘం అధ్యక్షుడు చింతల చంద్రారెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అంకతి సత్యం, మార్కెట్ కమిటీ సభ్యుడు రఘుపతి రెడ్డి, హాలియా విభాగ వ్యవసాయ సహాయ సంచాలకురాలు ఎం. సరిత, అనుముల మండల వ్యవసాయ అధికారి ఎం. వెంకన్న, పెద్దవూర మండల వ్యవసాయ అధికారి ఎం. సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ గా వనం సుజాత



దేవరకొండ, జూన్ 20(జనం సాక్షి ) దేవరకొండ పట్టణానికి చెందిన వనం సుజాత, తెలంగాణ రాష్ట్ర ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్, నల్లగొండ జిల్లా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ శనివారం నియమితులయ్యారు....భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కమిటీ జాయింట్ కన్వీనర్లు, జిల్లా కన్వీనర్లు, కో-కన్వీనర్లు మరియు జిల్లా జాయింట్ కన్వీనర్ల నియామకాలకు రాష్ట్ర పార్టీ నాయకత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు ఒక ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. నూతనంగా ఎన్నికైన వనం సుజాత మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ (ధార్మిక) జాయింట్ కన్వీనర్ గా ఈ బాధ్యతలను అప్పగించి, పార్టీకి మరియు దేశానికి సేవ చేసే గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు బీజేపీ రాష్ట్ర అగ్ర నాయకత్వానికి, అలాగే ఎండోమెంట్ సెల్ రాష్ట్ర నాయకత్వానికి, ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్ఝల సూర్య ప్రకాష్ , కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్, రాష్ట్ర మరియు జిల్లా కమిటీ, నూతన కమిటీ సభ్యులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు.

# హాలియాలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజలు..

- 298 గృహాల నిర్మాణానికి శ్రీకారం
- గుడిసెలు లేని పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పురపాలక చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా, జూన్ 20 జనంసాక్షి:**
హాలియా పురపాలక పరిధిలోని 2, 4, 7, 8, 10, 11 వార్డుల్లో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శనివారం భూమిపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురపాలక చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి భూమిపూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సురక్షితమైన నివాసం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ గృహ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి శాశ్వత గృహం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పురపాలక సంఘం కమిషనర్ కె. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా హాలియాను గుడిసెలు లేని పట్టణంగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. స్వంత స్థలం ఉండి గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలకు శాశ్వత గృహాలు కల్పించేందుకు ప్రాధాన్యంతో పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు హాలియా పురపాలక పరిధిలో మొత్తం 298 ఇందిరమ్మ గృహాలకు భూమిపూజలు నిర్వహించినట్లు తెలిపారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, పురపాలక సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు ప్రజాప్రతినిధి సైదులు, 5వ వార్డు సభ్యుడు యేసురాజు, 8వ వార్డు ప్రజాప్రతినిధి మొయినుద్దీన్, 9వ వార్డు సభ్యురాలు ముత్యాలు, 10వ వార్డు ప్రజాప్రతినిధి ఆంజనేయులు, 11వ వార్డు సభ్యుడు ప్రసాద్ నాయక్, 12వ వార్డు ప్రజాప్రతినిధి రంజిత్, ఇతర ప్రజాప్రతినిధులు, పురపాలక అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ విద్యార్థుల సామాజిక బాధ్యత

### సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం

### పర్యావరణవేత్త లీల లక్ష్మా రెడ్డి జన్మదినం సందర్బంగా మొక్కలు నాటిన విద్యార్థులు

**మునిపంపుల, జూన్ 20 (జనంసాక్షి):**
కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సీజీఆర్) వ్యవస్థాపక అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మునిపంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, సీజీఆర్ ప్రతినిధి దామెర ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ముఖ్యమని అన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న పురాతన చెట్లను గుర్తించి వాటిని "మాతృవృక్షాలు"గా పరిరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఈ చెట్లు పర్యావరణ సమతుల్యతకు, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సీజీఆర్ ప్రతినిధి దామెర ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, ఉపాధ్యాయులు త్రివేణి కుమార్ , గంటెపాక శివ కుమార్, బూడిద యశ్వంత్, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే వేముల ఆర్థిక సాయం

**రామన్నపేట, జూన్ 20 (జనంసాక్షి):**
మండలంలోని తుర్కపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం మృతుని కుటుంబ సభ్యులకు 40 వేల రూపాయల ఆర్థిక సాయం సర్పంచ్ చల్ల వరలక్ష్మి పిచ్చిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఫెసరీ జాన్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెసరి శ్రీకాంత్ రెడ్డి కూడా 5000 రూపాయల చొప్పున 10వేల రూపాయలు చెరుకు సోమయ్య కుటుంబానికి అందజేశారు. అదే గ్రామానికి చెందిన బాసాని మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబానికి కూడా ఎమ్మెల్యే వేముల వీరేశం పదివేల రూపాయల ఆర్థిక సాయం సర్పంచ్ చల్ల వరలక్ష్మి పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చల్లా వెంకటరెడ్డి, చిట్టిమల్ల అంజయ్య, వెంకట చారి, మల్లయ్య, నర్సిరెడ్డి, వెంకటయ్య, బాసాని శ్రీను, అంజయ్య, లింగయ్య, యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.






## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**సూర్యాపేట (జనంసాక్షి):**
యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నల్గొండ ఎలక్ట్రిసిటీ డిఈ డి.ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణా కేంద్రం శిక్షకులు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో యోగాపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి నిజ జీవితంలో యోగ ఎంతో అవసరమని తెలిపారు. మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం శిక్షకులు, యోగా గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ వేల సంవత్సరాల క్రితం భారతదేశంలో ఉద్భవించిన యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సాధనల కలయిక అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నేటి ఉదయం 6 గంటలకు బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంత్ నిరంకార సంస్థ జిల్లా అధ్యక్షురాలు కడారి సరళ ,యోగ సాధకులు లింగయ్య , మల్లారెడ్డి, గోరెంట్ల శ్రీనివాస్, సుధాకర్,వెంకన్న,శ్రీధర్, మురళీకృష్ణ, లక్ష్మీనారాయణ వెంకన్న, శ్రీధర్, సుదర్శన్ రెడ్డి, మంజుల, బాణాల శ్రీనివాస చారి, కృష్ణారెడ్డి, పాల్వాయి పద్మ, కళ్యాణి, రజిత,ఉమ, సుజాత, శ్రీదేవి, ధనలక్ష్మి సంధ్య, కవిత,సరిత,జ్యోతి, జాల వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకన్న, శేషాచారి, నిర్మల,రాజేశ్వరి, లక్ష్మి ,జయలక్ష్మి ,నాగరాజు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా సులభంగా, పారదర్శకంగా అందించేందుకే యూరియా బుకింగ్ యాప్

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**జనంసాక్షి, మిర్యాలగూడ:**
రైతులకు యూరియా, ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా చేయాలనే ఉద్దేశ్యంతో యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభిచామని ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాడు తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి నూతన యూరియా యాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినియోగిస్తూ పలు సంస్కరణలు తీసుకువస్తోందని తెలిపారు. యూరియా కోసం రైతులు అనవసర ఇబ్బందులు పడకుండా, సమయానికి ఎరువులు అందేలా ఈ యాప్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈరోజు యూరియా స్టాక్ పూర్తయ్యే వరకు బుకింగ్ ప్రక్రియ ఓపెన్‌లో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రేపటి నుంచి ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ఒకసారి, సాయంత్రం 6 గంటలకు మరోసారి యాప్‌లో బుకింగ్‌లు ఓపెన్ అవుతాయని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన మేరకు యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా రైతులకు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు, సరఫరా ప్రక్రియ వేగవంతమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ డి ఏ జగదీష్, ఆయా ఋషేంద్ర మణి, ఏఈఓ లు గోపి, రమేష్,వ్యవసాయశాఖ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య : హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా జనంసాక్షి జూన్ 19**
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని హ లియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యఈరోజు అనుముల గ్రామంలో ఉన్న అనుముల పాఠశాలలో నూతనంగా మంజూరైన ప్రీ?ప్రైమరీ (జఐఉ) తరగతిని మున్సిపల్ చైర్మన్ శ్రీ చింతల చంద్ర రెడ్డి గారు ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మన్ గారు ప్రభుత్వ పాఠశాలలో జఐఉ ప్రారంభించడం హర్షానందకరమని, ప్రభుత్వపాఠశాలల్లో శిక్షణను పొందిన నిపుణ ఉపాధ్యాయుల ద్వారా విద్యకు మెరుగైన ప్రమాణాలు రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. చైర్మన్ ఈ అవకాశాన్ని వినియోగం చేసుకొని గ్రామంలోని ఎక్కువ మంది పిల్లలను పాఠశాలకు చేర్చాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం పాఠశాల విద్యకు అనుముల గ్రామంలో అనేక సౌకర్యాలు కల్పించినందున, తాను కూడా పాఠశాల మౌలిక సదుపాయాల కోసం అవసరమయిన సహాయాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ రామ చంద్రయ్య , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి ప్రధానోపాధ్యాయుడు శ్రీ సుబ్బారావు , కౌన్సిలర్లు ఎడవెల్లి మేరీ రంజిత్ , డి. ప్రసాద్ నాయక్ , పిల్లి చంద్రకళ ఆంజనేయులు , చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, చెరువుపల్లి ముత్యాలు , నకరికంటి అన్నపూర్ణ సైదు , బొంగరాల యేసు రాజు , మజార్ మొయినుద్దీన్ , కుకుడాల ఆంజనేయులు , నామిని సుధాకర్ , పోలే మధుసూదన్ గారు, తదితర పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు నా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కొత్తగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కూడా నిర్వహించారు.





# టీచర్ గా మారి పాఠాలు బోధించిన జిల్లా ఎస్పీ నరసింహ

**ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య**

**పూర్వపు వృత్తిని గుర్తుచేసుకుని విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా ఎస్పీ**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ శనివారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఎనిమిదో తరగతి విద్యార్థులకు టీచర్ గా మారి పాఠాలు బోధించారు.మరో మారు తన పూర్వపు ఉపాధ్యాయ వృత్తిని గుర్తు చేసుకొని ఉత్తర ధ్రువం దక్షిణ ధ్రువం అంటూ సాంఘికశాస్త్రం పాఠాలను ఎనిమిదోవ తరగతి విద్యార్థులకు బోధించారు. ఆయన చెప్తున్న పాఠాలను విద్యార్థులు ఆసక్తిగా విన్నారు.తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల నందే తన కుమారుడు రుత్విక్ ను చేర్పించిన పాఠశాల జూనియర్ అసిస్టెంట్ హరితను అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందే నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన అనుభవజ్ఞులైన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, పిల్లలకు అర్థమయ్యే రీతిలో సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తారని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం కోసం ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదవాలని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచి స్నేహితులను మంచి పుస్తకాలను ఎంచుకొని కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు నైపుణ్యంతో విద్యార్థులకు పాఠాలు బోధించాలని, సర్కారు బడుల ప్రాముఖ్యతను సామర్థ్యాన్ని తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమం అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ సిఐ వెంకటయ్య, ఎస్ఐలు ఏడుకొండలు, సాయిరాం, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

## పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు

### జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నేడు సూర్యాపేట జిల్లా పరిధిలో నిర్వహించేరీ నీట్ పరీక్షల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గల పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కె.నరసింహ సంబంధిత అధికారులతో కలిసి భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు సెక్షన్ 163 బీఎన్ ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు.ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు.అదే విధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు చెప్పారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాతో సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎన్టీఏ చూపిన నిబంధనల ప్రకారం హాజరు కావాలని,సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫైర్ సంబంధ వస్తువులు, సెల్ ఫోన్స్ అనుమతి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రవీందర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ వెంకటయ్య, అధ్యాపకులు, నీట్ పరీక్ష నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో ఘనంగా మాజీ మంత్రి జానారెడ్డి జన్మదిన వేడుకలు



గుర్రంపోడు, జూన్ 20 (జనంసాక్షి) నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జానారెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృది లోనూ, తెలంగాణ రాజకీయాల్లోనూ జానా రెడ్డి పోషించిన పాత్ర అద్వితీయమైనదని కొనియాడారు. ఆయన నిరంతరం ప్రజాసేవలోనే గడపాలని, భగవంతుడు ఆయనకు నిండు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, జిల్లా నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, చనమల్ల జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాంరెడ్డి పల్లిలో భూమి బాట వివాదం..

## కర్రలతో పరస్పర దాడులు, ఇరువర్గాలపై కేసులు







**మర్రిగూడ, జూన్ 20 (జనంసాక్షి)** మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో వ్యవసాయ భూమికి వెళ్లే బాట విషయంలో రెండు కుటుంబాల మధ్య నెల కొన్న వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మాటామాటా పెరగడంతో ఇరువర్గాలు కర్రలు, దుడ్డుకర్రలతో పరస్పరం దాడి చేసుకోవడంతో పలువురు గాయపడిన ఘటన గ్రామంలో కలకలం రేపింది.

**మర్రిగూడ ఎస్ఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం**

రాంరెడ్డి గ్రామానికి చెందిన బేత సోంబాబు కుటుంబ సభ్యులు, అలాగే బేత ధనలక్ష్మి కుటుంబ సభ్యుల మధ్య వ్యవసాయ భూమికి వెళ్లే దారి విషయంలో గత కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం ఇరువర్గాల మధ్య మరోసారి వాగ్వాదం చోటుచేసుకోగా, అది క్రమంగా ఘర్షణకు దారితీసినట్లు సమాచారం.ఘర్షణ సమయంలో ఇరువర్గాలు కర్రలు, దుడ్డుకర్రలతో పరస్పరం దాడి చేసుకున్నట్లు తెలిసింది. ఈ దాడుల్లో ఇరువర్గాలకు చెందిన పలువురికి తల, చేతులు, శరీరంపై గాయాలు కాగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయపడిన వారిలో కొందరికి వైద్యులు కుట్లు వేసి చికిత్స అందించినట్లు తెలిసింది.

చికిత్స అనంతరం బాధితులు పోలీసులను ఆశ్రయించి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ఫిర్యాదుల మేరకు పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నామని, దర్యాప్తు అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.ఇదిలా ఉండగా, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. భూ వివాదాలు, కుటుంబ తగాదాలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని మర్రిగూడ ఎస్సై రాంబాబు ప్రజలకు సూచించారు.




# ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు

**- పాఠశాల ఛైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి**

**- మానస విద్యామందిర్‌లో ఘనంగా యోగా దినోత్సవం**



**మోటకొండూరు,జూన్ 20 (జనం సాక్షి):-** నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందని పాఠశాల ఛైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం మానస విద్యామందిర్ (బి.ఎం.ఆర్.ఎస్) పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు పలు రకాల యోగాసనాలు వేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి మాట్లాడుతూ.. నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే యోగా సాధన చేయడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని, ఒత్తిడి దూరమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం కాసేపు యోగాసనాలు వేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఈటి శ్రీలత, నవనీత, హనీఫ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.